# Three arrested for peddling ganja, 950 marijuana seized

**PNS ■ HYDERABAD**

Rachakonda police arrested three persons involved in three different cases on charges of peddling ganja in the limits of Rachakonda Police Commissionerate and seized 950 grams of ganja, Rs 2,990, two motorcycles, three mobile phones from their possession.

The accused are identified as Mohd Rasheed Khan (57), Sheikh Faisal (22) and Shaik Zaffar (22). The police said that the accused, Rasheed Khan, is a dossier criminal involved in several cases earlier.The police seized 50 sachets of Ganja weighing about 600 grams, cash of Rs.1,870, a mobile phone and a scooter from the first accused, 15 ganja packets weighing 50 grams approximately, a mobile phone and one Yamaha bike from second accused 10 ganja packets weighing 100 grams, a mobile phone and cash of Rs 1,120 from third accused. The police said that Mohd. Rasheed Khan from Balapur, was a habitual offender and involved in 30 criminal cases like burglary by night, ordinary thefts. Shaik Zaffar used to procure ganja from one Addu Bhai from Pahadi Shareef, Hyderabad for lower price and sold them for Rs 300 to Rs 500 per sachet of 10 grams in around areas of Pahadi Shareef,The police appealed to the general public that "In recent times we have seen several youth and students getting addicted to ganja/drugs, engaged in crime and other anti-social activities. Several families have become victims of this menace.

# మత్తుకు చెక్

- గంజాయి విక్రయిస్తున్న వేర్వేరు కేసుల్లో ముగ్గురు అరెస్ట్
- నిందితుల నుంచి 950 గ్రాముల గంజాయి, 2 మొబైల్ ఫోన్లు, 2 బైకులు, రూ. 2,990 నగదు స్వాధీనం



నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న గంజాయి ప్యాకెట్లను పరిశీలిస్తున్న రాచకొండ కమిషనరేట్ సీపీ డీఎస్ చౌహాన్

మన్సూరాబాద్, జనవరి 7: అక్రమంగా గంజాయిని విక్రయిస్తున్న మూడు వేర్వేరు కేసుల్లో ముగ్గురిని ఎల్బీనగర్ ఎస్ఓటీ పోలీసుల సహకారంతో పహాడీషరీఫ్, మీర్‌పేట్ పోలీసులు అరెస్ట్ చేశారు. మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారు. నిందితుల నుంచి 950 గ్రాముల గంజాయి, 2 మొబైల్ ఫోన్లు, 2 బైకులు, రూ. 2,990 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎల్బీనగర్‌లోని రాచకొండ పోలీస్ కమిషనరేట్ సీపీ క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీ డీఎస్ చౌహాన్ వివరాలు వెల్లడించారు. బాలాపూర్ మండలం, జల్‌పల్లి గేట్, న్యూబాబా నగర్‌కు చెందిన మహ్మద్ రషీద్‌ఖాన్ (57) ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. పాత నేరస్తుడు. రాచకొండ, సైబరాబాద్, హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ల పరిధిలోని 2016 నుంచి 2022 వరకు జరిగిన 30 కేసుల్లో నిందితుడు. పలు మార్లు జైలుకు వెళ్లి వచ్చిన అతడిలో మార్పు రాలేదు. రాత్రి వేళల్లో ఇండ్లలో దొంగతనాలు చేసే వాడు. ఈ మధ్య కాలంలో గంజాయి అక్రమంగా కొనుగోలు చేసి విక్రయించడాన్ని అలవర్చుకున్నాడు. దూల్‌పేట్‌కు చెందిన సంజయ్‌సింగ్ నుంచి తక్కువ ధరలో 10 గ్రాముల గంజాయి ప్యాకెట్లను సేకరించి అవసరమైన వారికి రూ.300 నుంచి రూ.500 అమ్ముతున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు నిందితుడైన రషీద్‌ఖాన్‌ను జల్‌పల్లి గేట్ వద్ద పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి నుంచి 600 గ్రాముల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. సంజయ్ సింగ్ పరారీలో ఉన్నాడు.

### పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో..

బాలాపూర్ మండలం, సాదత్‌నగర్ షాహీన్‌నగర్‌కు చెందిన షేక్ జఫార్ (22) మొబైల్ టెక్నీషియన్. అక్రమంగా గంజాయిని కొనుగోలు చేసి విక్రయిస్తే అధిక మొత్తంలో డబ్బులు సంపాదించవచ్చునన్న ఆశతో గంజాయి వ్యాపారంలోకి దిగాడు. పహాడీషరీఫ్‌కు చెందిన అడ్డు భాయి అనే వ్యక్తి వద్ద తక్కువ ధరంలో గంజాయిని కొనుగోలు చేస్తూ అవసరమైన వారికి 10 గ్రాముల గంజాయి ప్యాకెట్లను రూ.300 నుంచి రూ.500 అమ్ముతున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు షేక్ జఫార్‌ను పహాడీషరీఫ్ క్రాస్ రోడ్డు వద్ద పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి నుంచి 100 గ్రాముల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. అడ్డు బాయి పరారీలో ఉన్నాడు.

### మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో..

మీర్‌పేట్, సత్యం స్కూల్ సమీపంలోని నివసించే షేక్ ఫైజల్ (22) బైక్ మెకానిక్. మీర్‌పేట్‌కు చెందిన టామ్ అలియాస్ చింటూ వద్ద గంజాయిని కొనుగోలు చేసి అవసరమైన వారికి 10 గ్రాముల గంజాయి ప్యాకెట్లను రూ.300 నుంచి రూ.500 వందలకు అమ్ముతున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు నిందితుడైన షేక్ ఫైజల్‌ను పహాడీషరీఫ్ ప్రశాంతిహిల్స్ వద్ద పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి నుంచి 250 గ్రాముల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. చింటు పరారీలో ఉన్నాడు. ఈ సమావేశంలో ఎల్బీనగర్ డీసీపీ సన్‌ప్రీత్‌సింగ్, మల్కాజిగిరి డీసీపీ రక్షిత మూర్తి పాల్గొన్నారు.

# గడప ముంగిటకు గంజాయి

## వేర్వేరు కేసుల్లో ముగ్గురు నిందితుల అరెస్టు

### డీలర్ల వద్ద కొని.. బైక్‌పై తిరుగుతూ విక్రయాలు

ఈనాడు- హైదరాబాద్: కళాశాల విద్యార్థులు, యువత లక్ష్యంగా గంజాయి విక్రయిస్తున్న మూడు వేర్వేరు ముఠాలు ఎస్‌వోటీ, ఎల్బీనగర్ పోలీసులకు చిక్కాయి. నగరానికి చెందిన డీలర్లనుంచి తక్కువ ధరకు కొని బైకులపై వెళ్లి నాలుగైదు రెట్లు అధికంగా విద్యార్థులకు విక్రయిస్తున్నారు. కూపీలాగిన ఎస్‌వోటీ పోలీసులు ముగ్గుర్ని అరెస్టు చేశారు. మూడు కేసుల వివరాలను రాచకొండ కమిషనర్ డీఎస్ చౌహాన్ శనివారం విలేకర్లకు వెల్లడించారు. నిందితుల నుంచి 850 గ్రాముల గంజాయి, రెండు బైకులు, 3 ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

**కరడుగట్టిన నేరగాడు:** జల్‌పల్లికి చెందిన ఆటోడ్రైవర్ మహ్మద్ రషీద్ ఖాన్(57) కరడుగట్టిన నేరగాడు. ఇతనిపై నగరంలోని వివిధ స్టేషన్లలో 30 కేసులున్నాయి. ఇళ్లలో చోరీలు, వాహనాల దొంగతనాలు చేసే ఇతను 2016 నుంచి



స్వాధీనం చేసుకున్న గంజాయిని పరిశీలిస్తున్న కమిషనర్. చిత్రంలో ఎల్బీనగర్ డీసీపీ సన్‌ప్రీత్‌సింగ్

డ్రగ్స్ సరఫరాదారు అవతారమెత్తాడు. పహాడీషరీఫ్, బాలాపూర్ పోలీసులకు మూడు సార్లు పట్టుబడినా.. దందా కొనసాగిస్తున్నాడు. ధూల్‌పేటకు చెందిన సంజయ్ సింగ్ దగ్గర గంజాయి కొని కళాశాల విద్యార్థులకు అమ్ముతాడు. శుక్రవారం 50 ప్యాకెట్లతో కూడిన 500 గ్రాముల గంజాయిని తీసుకెళ్తున్న ఇతణ్ని ఎస్‌వోటీ ఎల్బీనగర్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ బృందం అదుపులోకి తీసుకుంది. ఫోన్, రూ. 1,870స్వాధీనం చేసుకున్నారు. సంజయ్‌సింగ్ పరారీలో ఉన్నాడు.

**మెకానిక్ ముసుగులో:** మీర్‌పేటకు చెందిన షేక్ ఫైసల్(22) మెకానిక్. మీర్‌పేటకు చెందిన టామ్ నుంచి గంజాయి కొని అవసరమైనవారికి ఎక్కువ ధరకు అమ్ముతాడు. ఎస్‌వోటీ ఎల్బీనగర్ బృందం అతనిపై నిఘా ఉంచి పహాడీషరీఫ్‌లో అరెస్టు చేశారు. 250 గ్రాముల గంజాయి, 2ఫోన్లు, బైకు స్వాధీనం చేసుకున్నారు. టామ్ పరారీలో ఉన్నాడు.

**మొబైల్ టెక్నీషియన్ దందా:** పహాడ్‌షరీఫ్‌లో మొబైల్ టెక్నీషియన్ షేక్ జాఫర్(22) డ్రగ్స్ విక్రయాలు మొదలెట్టాడు. అడ్డూబాయి నుంచి గంజాయి కొని తెలిసిన వారికి విక్రయిస్తాడు. ఇతని కదలికలపై నిఘా ఉంచి అరెస్టు చేసి 100 గ్రా. గంజాయి స్వాధీనం చేసుకున్నారు. అడ్డూబాయి పరారీలో ఉన్నాడు.